TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 09.08.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో 134 వ చర్చా కార్యక్రమం**"పోలవరం ప్రాజెక్టు–ఆదివాసులు–హక్కులు–చట్టాలు"** లో వక్తలుగా: ప్రొ॥ జయధీర్ తిరుమలరావు, రచయిత మరియు జానపద పరిరక్షకులు, శ్రీ తోకల గురవయ్య, "చెంచులోకం", డా॥ అప్కా నాగేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, డా॥ ద్యవనపల్లి సత్యనారాయణ, ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ మరియు రీసెర్చర్, శ్రీ సోడే మురళి, జాతీయ నాయకుడు, పీపుల్స్ అగైన్స్ట్ పోలవరం ప్రాజెక్టు(పిఎపిపి), శ్రీ తొడశం పుల్లారావు, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్(ఎఎస్‌యు) ప్రెసిడెంట్, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ వాసం ఆనంద్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్(ఎఎస్‌యు)ఇన్‌ఛార్జ్, కాకతీయ యూనివర్సిటీ.... పాల్గొన్నారు.

బహుళార్ధక సాధక పోలవరం రపాజెక్టు నిర్మాణం కోసం తెలంగాన రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 సవరణకు పార్లమెంటు ఆమోదం తెలిపిందిఈ తెలంగాన, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పార్లమెమటు సభ్యుల నిరసనలను లెక్కచేయకుండా బిల్లు పాస్ అయినట్లు ప్రకటించారు. పోలవరం నిర్మించడం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు ఒత్తిడితో క్యాబినెట్ మొదటి సమావేశంలోనే ప్రాజెక్టు నిర్మాణం ఖాయమనే సంకేతాలు ఇచ్చారు. ప్రజా ప్రయోజనాల కోసం ఏ ప్రాజెక్టు ప్రారంభించినా, దానివల్ల నష్టపోతున్న స్థానిక ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలి. వారికి మెరుగైన నష్టపరిహారాన్ని అందిస్తామని వారిని ఒప్పించాలి.ఆ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుసుకుని ప్రజాస్వామ్యయుతంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలి. ఇలా చేయడం సహజ న్యాయం.

కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అలా జరగడం లేదు. ప్రజల ప్రయోజనాలకోసం అసలే జరగడం లేదు. కేవలం బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. మరి ఆంధ్ర–తెలంగాణాల్లో మునిగిపోతున్న తొమ్మిది మండలాల్లోని ప్రజల పరిస్థితి ఏమిటి? సగానికి పైగా ఆదివాసులకు ప్రకృతితొ ఉన్న అనుబంధం మాటేమిటి? అడవి సంపద, సంస్కృతి, షెడ్యులు చట్టాలు, ఆదివాసుల ప్రత్యేక హక్కుల మాటేమిటి? ఆదివాసుల మనుగడలో ముఖ్యమైన ఈ అంశాలేవీ నష్టపరిహారానికి అర్హత కలిగినవి కావు. కావున పోలవరం ముంపు మండలాల ఆర్డినెన్స్ పోవడమే కాదు, ఆదివాసీలు తమ భవిష్యత్‌ను తాము నిర్ణయించుకునే స్థాయి ఆదివాసులకు రావడమే పరిష్కారం.

పోలవరం డ్యాంను ప్రస్తుత డిజైన్ ప్రకారమే నిర్మిస్తే మూడు లక్షలమంది ప్రజలు నిర్వాసితులవుతారు. ఒక నీటి పారుదల ప్రాజెక్టు మూలంగా ఇంథ పెద్ద సంఖ్యలో ఆదివాసీలు నిర్వాసితులవడం ఇదే మొదటిసారి అవుతుంది. ముంపుకు గురయ్యే ప్రాంతాలను పొరుగు రాష్ట్రానికి బదిలీ చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. నిజానికి కేంద్రం చేస్తున్న ఈ తతంగమంతా ప్రజా వ్యతిరేకం. చట్ట విరుద్ధం. ఏదైనా రాష్ట్రానికి సంబంధీమచిన సరిహద్దును మార్చాలంటే సంబంధిత రాష్ట్ర అనుమతితోనే జరగాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 చెబుతున్నది. కానీ పోలవరంపై వచ్చిన ఆర్డినెన్స్ తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేదు. దీనివల్ల ప్రత్యేక సాంస్కృతిక జీవనోపాధితో పాటు సాంస్కృతిక జీవనాన్ని, మనుగడను కోల్పోతారు. పోలవరం నిర్మాణంలో గ్రామాలు నీట మునుగుతాయి. ఇంతేకాకుమడా పోలవరం నిర్మాణం విషయంలో కేంద్రం సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తున్నది. సరిగ్గా ఇలాంటి సమస్య వచ్చినప్పుడు నిమాంగిరి బాక్సైట్ తవ్వకాల విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. ఒడిషా రాష్ట్రంలోని నియాంగిరి కొండల్లో వేదాంత కంపెనీ బాక్సైట్ తవ్వకాలను ప్రారంభించింది. దీంతో నియాంగిరి కొండ ప్రాంతం గల రాయగడ, కలహండీ జిల్లాల్లోని ఆదివాసీలు వేదాంత కంపెనీ తవ్వకాలను

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం స్థానిక ఆదివాసుల అనుమతి లేనిదే గనుల త్రవ్వకాలు జరపరాదని వేదాంత కంపెనీకి వ్యతిరేకంగా విస్పష్టంగా తీర్పు చెప్పింది. అంతేకాకుండా అక్కడ ఎలాంటి తవ్వకాలు జరపాలన్నా స్థనిక ఆదివాసీ గ్రామ సభల ఒప్పుకోలు తీర్మానాల తర్వాతనే జరగాలని ప్రకటించింది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలోనూ సుప్రీంకొర్టు ఇచ్చిన తీర్పును అటు కేంద్రం, ఇటు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలి. కానీ ఎందుకు ఇలా జరుగుతుందంటే కోస్టల్ కారిడార్‌లోని బడా పారిశ్రామికవేత్తల కోసం పోలవరాన్ని నిరశిస్తూ ప్రజల ప్రయోజనాల కోసమని నమ్మబలుకుతున్నారని వక్తలు పేర్కొన్నారు.
నోట్: ఈ కార్యక్రమంలో ఆదివాసీలు కిన్నెర కళాకారులు: రంగయ్య, పోచన్న, దుమ్మగోయిన శకునప్ప, మాదాస్ తిమ్మయ్య(చెంచు), "పందుగ సాయన్న - కథ"ను గానం చేశారు.
ఈరోజు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రచురించిన నెగడు-14 తెలంగాణ ఉద్యమ సంకలనం "ట్రైబ్స్ ఆఫ్ తెలంగాణ(సొసైటీ, రిలిజియన్ అండ్ కల్చర్)" అనే పుస్తకాన్ని తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎం.వేదకుమార్ మరియు చర్చ వక్తలు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో జి.యాదయ్య, లక్ష్మీనారాయణ, బి.రఘూ, కిరణ్, అన్వర్‌పటేల్, డా॥ రామకిషన్, కొమ్మిడి నర్సింహారెడ్డి, పట్టల శ్రీశైలం ...... తదితరులు పాల్గొన్నారు.

బోనకుర్తి సోమేశ్వర్
టిఆర్‌సి